క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాదులోని ఆమె నివాసంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి ఆధ్వర్యంలో 2024 సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు సునీత, అంజిరెడ్డి, పెంటారెడ్డి, సీఈఓ మధు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



కామారెడ్డి ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నార్సింగి బీజేపీ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డిని నార్సింగి బీజేపీ నాయకులు సోమవారం మండల కేంద్రంలో సన్మానించారు. కామారెడ్డి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఎమ్మెల్యేను ఆపి సన్మానించారు. బీజేపీ నాయకులు వెంకటరమణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపయజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, లింగారెడ్డి, వార్డుమెంబర్ నరేశ్, బీజేవైఎం నాయకులు ఉన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో మంగళవారం ఉదయం విద్యుత్ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఏఈ నర్సింలు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సదస్సును వినియోగదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎలాంటి సమస్యలున్న ఫిర్యాదు చేయవచ్చన్నారు.

ఈటలను కలిసిన వెంగళ్‌రావు



ఈటలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంగళ్‌రావు

చేగుంట(తూప్రాన్): మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసినట్లు బీజేపీ జిల్లా నాయకులు వెంగళ్‌రావు తెలిపారు. సోమవారం ఈటలను కలిసిన వెంగళ్‌రావు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం తీసుకోవాల్సిన అంశాలపై ఈటలతో చర్చించినట్లు వెంగళ్‌రావు పేర్కొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడి పూజలో గురుస్వామి రుపేశ్

తూప్రాన్: అయ్యప్ప దేవాలయంలో రుపేశ్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మహా అన్నదానం నిర్వ హించారు. కార్యక్రమంలో నేతి మహేశ్, సత్య నారాయణ, అంజాగౌడ్, యాదగౌడ్, భిక్షపతి గౌడ్, రమేశ్ రెడ్డి, శ్రీహరి, నాగేశ్, తిమ్మాపురం నర్సింలు, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ముత్యంరెడ్డి సేవలు మరువలేనివి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చేగుంట(తూప్రాన్): దివంగత ఎమ్మెల్యే చెరుకు ముత్యంరెడ్డి జయంతిని చేగుంటలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వడ్ల నవీన్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ముత్యంరెడ్డి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పార్టీ అభిమానులు ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, నాయకులు శ్రీనివాస్, మొజామిల్, స్టాలిన్, ఆగం, రాజు, శ్రీకాంత్, శేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల నూతనోత్సాహం

జిల్లా వ్యాప్తంగా సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయాల్లో వారు కొత్త సంవత్సరంలో అనుకున్న లక్ష్యం నెరవేరాలంటూ ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు వారి ముంగిళ్లలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు రంగుల ముగ్గులు వేశారు.



శివ్వంపేట(నర్సాపూర్): ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు



మనోహరాబాద్(తూప్రాన్): బంగారమ్మ దేవాలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



టేక్మాల్(మెదక్): దనూరలో కేక్‌కట్ చేస్తున్న ప్రజలు



శివ్వంపేట(నర్సాపూర్): స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు



మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిన్నశంకరంపేట(మెదక్): జంగరాయిలో ..



పెద్దశంకరంపేట(మెదక్): మూసపేట్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



రామాయంపేటలో కేక్ కట్ చేస్తున్న కాలనీవాసులు

రామాయంపేట(మెదక్): 2023కు వీడ్కోలు పలుకుతూ 2024కు స్వాగతం పలుకుతూ రామాయంపేటలోని పలు వార్డుల్లో ఆదివారం రాత్రి కేక్ కత్తిరించి సంబరాలు చేసుకున్నారు. ఈమేరకు రాత్రి పట్టణంలోని కేసీఆర్ కాలనీలో కాలనీవాసులు కేక్ కత్తిరించి వేడుకలు నిర్వహించారు.

ప్రమాదకరంగా వారధులు

- అదుపు తప్పితే అంతే సంగతులు
- విరిగిన రక్షణ దిమ్మెలు
- పట్టించుకోని అధికారులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో వాగులు, కాల్వలపై నిర్మించిన వారధులు, కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. మండలంలోని మంగళపర్తి, మానెపల్లి గ్రామాలను కలిపే వారధి నేడు ధ్వంసమైంది. మెల్లూర్ – కొప్పులపల్లి రెండు గ్రామాల మధ్య ఉన్న కాలువపై నిర్మించిన వంతెన వల్ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోయింది. అయితే ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలకు ఇరువైపుల ఉన్న రక్షణగోడలు విరిగిపోయాయి. దీంతో ఈ వంతెన గుండా ప్రయాణించేటప్పుడు, ఏ మాత్రం ఆదమరిచినా వాగులోకి పడిపోవడం ఖాయం. శిథిలావస్థకు చేరిన వంతెన వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, ప్రయాణికులు జంకుతున్నారు. వంతెలనకు రక్షణ దిమ్మెలు ఏర్పాటులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, ప్రమాదం పొంచి ఉన్న వంతెనల వద్ద మరమ్మతులు, నూతన వంతెనలను నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.



ప్రమాదంగా మెల్లూర్ - కొప్పులపల్లి వంతెన

అయోధ్య అక్షింతల ఊరేగింపు

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో సోమవారం అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన పూజిత అక్షింతల కలశాలను ఊరేగించారు. భజన పాటలతో, శ్రీరాముడి నినాదాలతో గ్రామంలో అక్షింతలను ఊరేగించి, రాజరాజేశ్వరీ ఆలయంలో భద్రపరిచారు. ఈనెల 5న గ్రామంలోని ఇంటింటికీ అక్షింతలతో పాటు ఫొటో, కరపత్రాన్ని పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌శర్మ, సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నిమ్మ రమేశ్, నాయకులు సిద్దు, కిషోర్, రాజు, సురేశ్, దర్గాప్రసాద్, మోహన్, రాజు, అనిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): అయోధ్య రామాలయం నుంచి అక్షింతల కలశం అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్టు ద్వారా సోమవారం మనోహరాబాద్ మండల రంగాయపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా భక్తులు గ్రామంలో అక్షింతల కలశంకు ప్రత్యేక పూజలు చేసి, వీధుల్లో శోభయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు, గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎంతో పవిత్రమైన అయోధ్య రాముడి నుంచి వచ్చిన అక్షింతలను ప్రతీ ఇంటికి అందజేస్తామని తెలిపారు.

ఇంటింటికీ అక్షింతల పంపిణీ

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మడూర్ గ్రామంలో ఇంటింటికీ అయోధ్య రామాలయ అక్షింతలను సోమవారం అందజేశారు. శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతలను సేవ సమితి సభ్యులు నరేశ్‌గౌడ్, రమేశ్ అందజేశారు. అక్షింతలతో పాటు కరపత్రికను అందజేసి విగ్రహ ప్రతిష్ఠ వరకు విజయమంత్రం జపించాలని కోరారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని గొట్టిముక్కుల, కొత్తపేట్, కమలాపూర్, దానంపల్లి, బుజరాన్‌పల్లి, తదితర గ్రామాల్లో అయోధ్య శ్రీరామ క్షేత్ర తీర్థ అక్షింతలను బాధ్యులు సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో హనుమాన్ మందిర్ నుంచి పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రతీ ఇంటికి అక్షింతలతో పాటు అయోధ్య రామాలయం ఫొటో, కరపత్రం, పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర బాధ్యులు జైహింద్‌రెడ్డి, సీతారామారావు, సర్వేశ్వర్, సతీశ్‌గౌడ్, మధు, రవివర్మ, కృష్ణ, అనిల్, విశ్వేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.



టేక్మాల్(మెదక్): అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న భక్తులు



పెద్దశంకరంపేట(మెదక్) గొట్టి ముక్కులలో..



మనోహరాబాద్(తూప్రాన్): రంగాయపల్లిలో ..



చిన్నశంకరంపేట(మెదక్): మడూర్‌లో ..



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలి

- ఏఎంసీ చైర్మన్ జగపతి
- మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మెదక్ మున్సిపాలిటీ: మున్నూరు కాపులందరూ ఐక్యంగా, అన్ని రంగాల్లో రాణించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏఎంసీ చైర్మన్ జగపతి సూచించారు. సోమవారం పిట్లం బేస్ సంఘ భవనంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్నూరు కాపులు సంఘటితంగా ఏకమైతే ఉండే ప్రయోజనాలను, ఐక్యతతో ఉండాల్సిన అవశ్యకతను వివరించారు. మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ కానుగు రాజశేఖర్, పట్టణాధ్యక్షుడు కొంగటి గట్టేశ్, సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆది బలరాం, రమేశ్, కోశాధికారి మెరుగు రాజు, ఆయా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కుల్ల నర్సింలు, కొంగటి మల్లేశం, గందె అనిల్, కొత్త దశరథం, కాస యాదగిరి, ఆకుల రవి, సింగంశెట్టి తిరుపతి, మధు, తూర్పు శ్రీనివాస్, సంగాయిపేట కృష్ణ, గాజుల సురేశ్, రమేశ్, కామాటి కృష్ణ, చల్లా రాహుల్, రాజుతో పాటు మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలం రామంతాపూర్, రామంతాపూర్ తండా పంచాయతీల్లో సోమవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. శెట్టిపల్లికలాన్ ఇండియన్ బ్యాంక్ నోడల్ అధికారి హర్షవర్ధన్ ఆధ్వర్యంలో డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కేంద్ర పథకాలపై క్షేత్రస్థాయిలో చాలామందికి అవగాహన లేకపోవడంతో అర్హులకు లబ్ధి చేకూరడం లేదన్నారు. పథకాలు గ్రామీణ స్థాయిలో చేరాలనే కేంద్రం సంకల్పయాత్రకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. అంతకుముందు కేంద్ర పథకాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఫకీరా, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రామంతాపూర్ తండాలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నోడల్ అధికారి హర్షవర్ధన్

భీమా కోరేగాంవ్ అమరుల త్యాగం గొప్పది

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని బెజుగామ గ్రామంలో భీమాకోరెగావ్ విజయ్ దివాస్ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని, బెజుగామలో డీబీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పిష్వా బ్రాహ్మణుల దాష్టీకాలపై తిరుగుబాటు చేసిన భీమాకోరేగావ్ మహర్ వీరుల వారసత్వాన్ని బహుజనులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, డీబీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నేడు బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభ

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకటౌన్: పట్టణంలో మంగళవారం బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. సభకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పట్టణంలోని రజనీకర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగే కృతజ్ఞత సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

దుబ్బాక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ వెంకటయ్య, తిరుపతి, పాండు తదితరులు ఉన్నారు.

అనాథలకు అండగా లిటిల్ సోల్జర్ ఫౌండేషన్

గజ్వేల్‌రూరల్: తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులకు లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. మండల పరిధిలోని కొల్గూరు గ్రామానికి చెందిన నీరుడి భాస్కర్ ఏడాది క్రితం మృతి చెందగా, అతని భార్య కవిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయం తెలుసుకున్న నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం వారి కోసం క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులను అందజేస్తున్న లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ సభ్యులు

మున్సిపల్ కార్మికులకు స్వెట్టర్లు అందజేత

సిద్దిపేటజోన్: చలికాలంలో పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లు అందజేసి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు దాతృత్వం చాటుకున్నారు. స్థానిక నెక్లెస్ రోడ్డుపై నిత్యం వాకింగ్ చేసే వందలాది మంది ఫ్రెండ్లీ వాకర్స్ పేరిట అసోసియేషన్ ఏర్పాటు చేసుకొన్నారు. సోమవారం అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె బాలకిషన్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు కోమటిచెర్వును శుభ్రం చేసే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, పర్యాటక శాఖ సిబ్బందికి స్వెట్టర్లు అందజేశారు. కార్యక్రమంలో యాదగిరి, దుర్గయ్య, జైపాల్ రెడ్డి, రాజు, పద్మారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అంజయ్య, చంద్రం, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.